# ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వండి




**అనంతపురం జూలై 30 నవభూమి :** పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) పై జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) క్రింద జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో బిలో పవర్టి లైన్ క్రింద ఉన్న 20% నిరుపేద ప్రజలకు పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వాలని అన్నారు. 2029 సంవత్సరంలోపు వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదల అవసరాలను బట్టి సహాయం అందించాలని, కుటుంబాలను దత్తత చేసుకోవాలని, అలాగే వెనుకబాటుకు చేసుకొని ఒక గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వాలని అన్నారు. ఈ విషయంపై ఆయా పరిశ్రమలు యజమానులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజా, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, వివిధ భారీ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంగిడిగూడెం గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు

### పరిశీలించిన ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో



**దెందులూరు జులై 30 నవభూమి :** పంగిడిగూడెం పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ పంచాయతీకి చెల్లించవలసిన అన్ని రకాల పనులను సరైన సమయంలో సక్రమంగా చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంగిడిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి చల్ల బోయిన దుర్గాప్రసాద్ అన్నారు. మండలంలోని పంగిడిగూడెం పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో ప్రకాష్, డిప్యూటీ ఎంపీడీవో సుబ్బా రాయన్, లు పారిశుద్ధ్య పరిరక్షణ పనులు పరిశీలించారు. పంగిడి గూడెం పంచాయతీ కార్యదర్శి చల్లబోయిన దుర్గాప్రసాద్ కు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ మురుగునీరు నిలవ లేకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## నేడు కొవ్వలిలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమం

### ఇంటింటికి తిరిగి ప్రచారం చేయనున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు జులై 30 నవభూమి** :తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించే సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం మూడు గంటలకు నిర్వహిస్తున్నామని కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చెన్నారావు, కొవ్వలి సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులు వెలమాటి అనిల్, గోదావరి డిసి చైర్మన్ కొవ్వలి గ్రామం మాజీ సర్పంచ్ వెలమాటి రాంబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కసుకుర్తి రామకృష్ణ, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు అన్నారు. గురువారం సాయంత్రం మూడు గంటల నుండి కొవ్వలి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం సుపరిపాలన పై తోలి అడుగు కార్యక్రమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత తో పాటు ఎంపీడీవో తాసిల్దార్ మండల స్థాయి అధికారులు పార్టీ నాయకులు , పార్టీ సీనియర్ నాయకులు వేలమాటి మోహనకృష్ణ ,మాజీ ఎంపీపీ పప్పుల సుశీల జనార్దన్ రావు, తెలుగుదేశం పార్టీ యువనేత మాజీ ఎంపిటిసి నిటా సుధాకర్ రావు, మాజీ ఎంపిటిసి గొరిపర్తి శ్రీనివాస్, టిడిపి తెలుగు యువత నేత హరికృష్ణ, తెలియ దేశం పార్టీ యువనేత బాలమురళీకృష్ణ, అశోక్, మహేష్, తెలుగుదేశం గ్రామ తెలుగు యువత ఐటి విభాగం రైతు విభాగం పలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పౌర సరఫరాల గొడం పాయింట్‌ను తనిఖీ చేసిన :సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఎమ్మిగనూరు, జూలై 30(నవభూమి):** ఎమ్మిగనూరు పట్టణంలోని పౌర సరఫరాల గోదామును బుధవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా గోదాములో ఉన్న రేషన్ నిల్వలు, పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, లెక్కలు మరియు రికార్డుల నిర్వహణపై సబ్ కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద అర్హులైన కుటుంబాలకు పంపిణీ చేయబడుతున్న రేషన్ మరియు ఇతర అవసర వస్తువులు లబ్ధిదారులకు సమయానికి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో ఏ విధమైన అవకతవకలు చోటుచేసుకోకూడదని, నిల్వల లెక్కలు సరైన విధంగా నిర్వహించడంతో పాటు పౌర సరఫరాల విభాగం అధికారుల నుండి క్రమం తప్పకుండా పర్యవేక్షణ జరగాలని సూచించారు. అనంతరం బియ్యం, జొన్న బస్తాల యొక్క బరువును తనిఖీ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేష ఫణి, ఉప తహశీల్దారు వీరేంద్ర గౌడ్, పౌరసరఫరాల ఉప తాహసిల్దార్ చంద్ర కళ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఐకమత్యంతోనే అభివృద్ధి పరిష్కారం

◆ ఆల్ఇండియా పాస్టర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి జీవన్ కుమార్ ◆ రాష్ట్ర మాజీ హెూం మంత్రి డాక్టర్ తానేటి వనిత






**దెందులూరు జులై 30 నవభూమి :**అందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో ముందుకు సాగాలని తద్వారాన్ని అభివృద్ధి పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత మంగళవారం ఏలూరు డిసిఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ప్రారంభోత్సవ సమావేశం జాతీయ అధ్యక్షులు రెబ్బ ఇమ్మానియేల్ ,జాతీయ కార్యదర్శి రెవరెండ్ డాక్టర్ జీవన్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ తానేటి వనిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవుని మనస్తత్వాన్ని కలిగి ఉండాలన్నారు ప్రేమ క్షమించడం ఆదరణ లక్ష్యాలుగా జీవిస్తేనే మోక్షమార్గం లభిస్తుంది ఎవరైనా ప్రతి మాట ఆచితూచి డాక్టర్ ప్రవీణ్ పగడాల మరణం ఎంతో బాధించిందని ఆయన కుటుంబానికి ఆధ్యాత్మిక లోకానికి పాస్టర్లు ప్రజలందరూ మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తొలుత ఆయన గుర్తుపట్ల రెండు నిమిషాలు మౌనం అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ ఐకమత్యంతో ప్రతి ఒక్కరు జీవించాలన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో పేద బడుగు బలహీన వర్గాలకు అందడం స్వచ్ఛంద సంస్థలు నాయకులు ప్రాథమిక హక్కులు స్వేచ్ఛగా అందేలా అమలయ్యేలా కృషి చేయాలి ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జీరో మాట్లాడుతూ ఆధ్యాత్మిక అభివృద్ధి ఐక్యత సేవ ప్రేమ గుణాలతో ప్రతి ఒక్కరు జీవించాలన్నారు పేదలకు సేవ ఆధ్యాత్మిక అభివృద్ధి లక్ష్యంగా సంఘాలు బలోపేతం కావాలని నూతనంగా ఆవిర్భవించిన ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ సంస్థను అభినందించారు. దేశంలోని 28 రాష్ట్రాల పరిధిలో పాస్టర్లు అంతా కలిసి ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ గా ఏర్పడినట్లు ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రెవరెండ్ పాస్టర్ జీవన్ కుమార్ అన్నారు. సమావేశంలో జాతీయ కార్యదర్శి డాక్టర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక అభివృద్ధి విస్తరింప చేయడం దాడులు క్రైస్తవులపై నివారణ పేదలకు సేవ లక్ష్యంగాఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులుగా రెవరెండ్ బిషప్ ఇమ్మానియేల్ జాతీయ సెక్రెటరీగా జీవన్ కుమార్ నియమితులయ్యారన్నారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఏఐపిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నమన్నారు. అయితే కొన్నిచోట్ల క్రిస్టియన్ మీద దాడులు జరుగుతుండటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దురాగతాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఏఐపిఎఫ్ ఆధ్వర్యంలో పాస్టర్లంతా దేశంలో ఎక్కడ ఏ విధమైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినట్లయితే వెంటనే తమ వంతు సేవలు అందిస్తూ దేశం సుభిక్షంగా ఉండేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్టర్ లు జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ మనమంతా భారతీయులమని అందరంఒకటే అని చాటి చెప్పారు. అనంతరం మాజీ హెూంమంత్రి రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు అతిథులు ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. పుస్తక ఆవిష్కరణ నేషనల్ సెక్రటరీ డాక్టర్ జీవన్ కుమార్ వ్రాసిన ఆధ్యాత్మిక పుస్తకాన్ని మాజీ హెూం మంత్రి డాక్టర్ వనిత రిటైర్డ్ అయ్యే అధికారులు బిషప్‌లు విడుదల చేశారు



## ఈదరపల్లి వంతెన ఇరువైపులా అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం జులై 30. (నవభూమి ప్రతినిధి):** అమలాపురం ముఖద్వారం ఈదరపల్లి వంతెనకు ఇరు వైపులా (ఎగువ దిగువ) పురపాలక సంఘ%శీ%, అమ లాపురం అర్బన్ డెవలప్మెం ట్ అథారిటీ సమన్వయం తో వాహనాలు పాదచారు లు సులభతరంగా రాక పోకలు సాగించే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలు అన్నీ తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం పురపాలక రహదారులు భవనాల శాఖ ఏపీ ఈపీడీ సీఎల్ ఇంజనీర్లతో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి ఇటీవల నూతనంగా నిర్మించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువన చేస్తున్న పను ల పురోగతిపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన .మాట్లాడుతూ అప్రోచ్ రోడ్ల నిర్మా ణాన్ని వేగవంతం చేస్తూ వంతెన సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. వంతెనకు ఇరువైపులా అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని ఏపీ ఈపీ డీసీఎల్ సూపరిం టెంట్ ఇంజనీర్ బి రాజే శ్వరిని ఆదేశించారు.. ఈ కార్యక్రమం లో రహదారులు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి రాము, స్థానిక పురపాలక సంఘ కమి షనర్ నిర్మల్ కుమార్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తల ఇళ్లకు కాదు..సామాన్యుల వద్దకు వెళ్లండి

### కూటమి ప్రభుత్వ పని తీరు ఏంటో చెబుతారు

### వైసీపీ సరికొత్త నాటకాలపై టీడీపీ నాయకుల ఆగ్రహం

**అనంతపురం జూలై 30 నవభూమి :**వైసీపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం కాదు సామాన్యుల వద్దకు వెళ్తే కూటమి ప్రభుత్వ పాలన గురించి చెబుతారని వైసీపీ నాయకులకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ సూచించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుయువత నాయకులతో మీడియాతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైసిపి నాయకులు కొత్త రకం నాటకాలకు తెర లేపారన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలు మోసం చేశారు కాబట్టే టీడీపీకి అధికారం ఇచ్చారని.. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఏ ఇంటికి వెళ్లినా తల్లికి వందనం అందుతోందని చెబుతున్నారన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. ప్రజల అభిమానం చూరగొన్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తాము వెళు _న్నామని.. వైసిపి వారు మాత్రం ఆ పార్టీ నాయకుల ఇళ్లకు మాత్రమే వెళ్తున్నారన్నారు. వైసీపీ పార్టీ నాయకుల ఇళ్లకు ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. మీరు జగన్ ఫోటోలతో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఇస్తే.. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, స్కూల్ యూనిఫాం లు అందించారన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు చెప్పే మాటలు ఎవరూ నమ్మడం లేదని.. కొన్ని చోట వారికి అవమానాలే ఎదురవుతున్నాయని సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శివకృష్ణ, తెలుగుయువత నాయకుడు శశి భూషణ్ లు పాల్గొన్నారు.




## విద్యార్థులు దోమల ద్వారా

# వచ్చే వ్యాధులు పట్ల, జాగ్రత్తగా ఉండాలి





**దెందులూరు జులై 30 నవభూమి :** వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులతో పాటు ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే డెంగు మలేరియా,టైఫాయిడ్, వంటి జ్వరాలును అరికట్టుకోగలుగుతామని విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఏలూరు కొత్తపేట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శశాంక్ సూచించారు" జాతీయ డెంగు వ్యతిరేక మాసోత్స వ కార్యక్రమంలో భాగంగా స్థానిక కొత్తపేట గాంధీ మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి విద్యార్థులకు జ్వరాలు మరియు ఇతర అంటూ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ దోమ కుట్టడం వలన డెంగు, మలేరియా, చికున్ గున్యా కలుషితమైన నీరు ఆహారం తినటం /త్రాగటం వలన టైఫాయిడ్,అతిసార, కామెర్లు సంభవిస్తాయని విద్యార్థులు వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన కీటకం దోమని వీటిలో నీటిలో పెరిగి మన రక్తం త్రాగి మనకే ప్రమాదకరమైన అంటు రోగాలు అంటించే చిన్న కీటకమని మూడు రకాల దోమలు ప్రమాదకరమని,మలేరియా జ్వరం ఆడ అనాఫిలాస్ దోమ కుట్టడం వల్ల, డెంగ్యూ చికెన్ గున్యా జ్వరాలు ఎడిష్ దోమ ద్వారా వస్తుందని, కూలెక్స్ దోమ కుట్టడం వల్ల బోదకాలు మెదడువాపు సంభవిస్తాయని అలాగే వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కువగా ఎక్కడ బడితే అక్కడ నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది దోమల ద్వారా మలేరియా, డెంగు, చికెన్ గున్యా,వైరల్ ఫీవర్స్ అలాగే నీరు కలుషితం వల్ల డయేరియా, టైఫాయిడ్, కామెర్లు మొదలగు అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీని నివారించాలంటే పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని దోమలు వృద్ధి చెందకుండా దోమలు పెరిగే స్థలాలైనా నీళ్ల తొట్టెలు, డ్రమ్ములు, మూతల్లేని నూతులు, పూల కుండీలు రుబ్బురోలు ,ఫ్లవర్ వాజ్, ఎయిర్ కూలర్స్ ఎప్పటికప్పుడు శు భ్రపరచుకొని మూతలు పట్టుకోవాలని పనికిరాని వస్తువులైన టైర్లు, వాడేసిన కొబ్బరి బొండాలు పగిలిపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వస్తువులను విసర్జించాలని ఫ్రైడే డ్రై డే ఆచరించాలని అలాగే డయేరియా, టైఫాయిడ్, కామెర్లు మొదలు అంటువ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రత భోజనానికి ముందు తర్వాత హ్యాండ్ వాష్ ఆచరించాలని, వేడి వేడి తాజా ఆహారపదార్థాలు భుజించాలి. అనారోగ్యం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కార్యకర్తను ఆశా కార్యకర్తను లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న్ని సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, రామకృష్ణ ఆరోగ్య కార్యకర్త వెంకటలక్ష్మి,శ్రీలక్ష్మి నీలాదేవి,దుర్గ , ఆశా కార్యకర్తలు అనురాధ, చిట్టెమ్మ, దుర్గ, మణి ప్రధానోపాధ్యాయులు సునీత ఉపాధ్యాయులు సుబ్బారావు వ్యాయామ ఉపాధ్యాయులు అరుణ, ఇందిరా, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చర్యలు తప్పవు

**అనంతపురం, జూలై 30 నవభూమి :**తల్లిదండ్రుల పట్లఅనుచితంగా ప్రవర్తించి వారిని ఇబ్బంది పెట్టిన చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని, ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ద్వారాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారిమలోలా హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో వయోవృద్ధులు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు మరియు వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం - 2007 పై అవగాహన మరియు ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమం చట్టం - 2007 మరియు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా సీనియర్ సిటిజెన్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోజిల్లాఅధికారులకు చట్టంపై అవగాహన మరియు చట్టం అమలుపై దిశా నిర్దేశం చేయడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం వారిని కంటికి రెప్పలా చూసుకోవడం నేర్పుతాయని తెలిపారు. కానీ నేటి సమాజంలో దురదృష్టవశాత్తు మారుతున్న కాలంతో పాటు కొన్ని కుటుంబాల్లో నైతిక విలువలు సైతం మరుగునపడి వృద్ధులు నిర్లక్ష్యానికి ,అగౌరవము తో నిరాదరణకు గురవుతున్నట్లు తెలిపారు. ఇలాంటి దుస్థితిని నివారించడానికి ఈ చట్టం రూపొందించబడిందని తెలియజేశారు. పిల్లలు తమ తల్లిదండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను పోషించి ఏ స్వార్థం లేకుండా వారిని పెంచి సమాజంలో గౌరవప్రదంగా ఉండేందుకు తమ జీవితాలను త్యాగం చేసినట్లుగుర్తుంచుకోవాలన్నారు. సరైన అవగాహన రాహిత్యం లేక కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలో అనేక సందర్భాల్లో ఎక్కువగా వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలనుండిరక్షణకల్పించాలని, వేధింపుల నుండి కాపాడాలని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అలాగే కోర్టు ఉత్తర్వులు పోలీసు కేసుల నమోదు లాంటివి ఫిర్యాదులలో పేర్కొంటున్నారని తెలిపారు. కేవలంఆస్తులురాయించుకునేంతవరకు బాగానే ఉండి ఆ తర్వాత తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనితల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. వృద్ధాప్యం అనేది ఎవరి జీవితంలోనైనా అత్యంత సున్నితమైన దశ అని ఆ సమయంలో వారి చుట్టూ ఉన్న ప్రతిదీ చాలా సున్నితంగామారుతుంది కాబట్టి వారు ఇష్టం లేకపోయినా జీవించడానికి ఇతర కుటుంబ వ్యక్తులపై ఆధారపడి ఉంటారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లలనుంచి సంరక్షణను కోరుకునేసమయంవచ్చినప్పుడు మంచి ఆరోగ్యాన్ని ఉన్నత జీవనప్రమాణాలనుఅందించాలని అలాగే వారికిఅవసరమైన గౌరవం ,ప్రేమను ఆయా కుటుంబాలలోని పిల్లలు అందించాలని సూచించారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల చూపే ప్రేమ అనురాగాలే భవిష్యత్తు రోజుల్లో మీ పిల్లల నుంచి మీకు వస్తాయన్న విషయాన్ని మరవకూడదని తెలిపారు. తల్లిదండ్రులు వృద్ధులు వయోవృద్ధులను వారి కుటుంబాలు పిల్లలు చూసుకోక పోవడం వారిని మానసికంగా నిర్లక్ష్యంచేయడం శారీరకఆర్థికమద్దతుఇవ్వలేకపోవడం లాంటి ఘటనలు చోటు చేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సీనియర్ సిటిజన్ సంరక్షణ లేదా రక్షణను తెలిపే చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డి ఆర్ ఓ తెలిపారు. చట్టంఅమల్లో భాగంగా జిల్లా స్థాయి కమిటీ పకడ్బందీ చర్యలు తీసుకుని వయోవృద్ధులకుతగినన్యాయంచేయడానికి కృషి చేస్తామని డిఆర్ఓ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వయోవృద్ధులు వచ్చినప్పుడు వారిని ఆత్మీయంగా పలకరించి వారిసమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా అన్ని ఆసుపత్రులలో అవసరమైన మేరకు వయోవృద్ధుల ఆరోగ్య సమస్యల ను వైద్య సేవలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు రేషన్ పంపిణీ సందర్భాల్లో కూడా వారిని వీలైనంతగా మానవతా దృక్పథంతో సహకరించాలని డిఆర్ఓ సూచించారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబాలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయిలో కూడా అధికారులు వారి హక్కులకు భంగం కలిగించకుండా సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ తెలిపారు. ఈ సమావేశంలో అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, ఎం హెచ్ వో ఈ బి దేవి, సీనియర్ అడ్వకేట్ నల్లప్ప, వివిధ శాఖలకు చెందిన అధికారులు పలువురు సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
గురువారం
31 । జులై,2025

# విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం



**దెందులూరు జులై 30 నవభూమి:**పెదవేగి మండలం ప్రభుత్వ మండల ప్రజాపరిషత్ పాఠశాల కొండలరావు పాలెం నందు పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కిరణ్మయి అధ్యక్షత వహించగా పెదవేగి మండలం విద్యాశాఖ అధికారి సబ్బితి నరసింహ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ శ్రీ దిడ్ల యాంజిలో, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. జె.ఎ.స్టీవెన్,%ఖుఖీ% జిల్లా నాయకులు లక్ష్మణ్ గారు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, మరియు సభ్యులు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంజిలో మాట్లాడుతూ" పేదవాడిగా పుట్టడం మన తప్పు కాదని – పేదవాడిగా చనిపోవడం మన తప్పు అవుతుందని" కాబట్టి పేదరిక నిర్మూలనకు చదివే ఏకైక మార్గమని, చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకొని మన కుటుంబాల్లో ఉండే పేదరికం నిర్మూలించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. పెదవేగి 1 సబ్బితి నరసింహమూర్తి మాట్లాడుతూ ట్రేస్ ఇండియా సంస్థ ద్వారా దిడ్ల యాంజిలోగారు పేద పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని, పిల్లలందరూ వాటిని ఉపయోగించుకుని సహాయం చేసిన వారిని మర్చిపోకూడదని, పాఠశాలను క్రమశిక్షణగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కిరణ్మయి టీచరుగారు సేవలను కొనియాడారు. పాఠశాల తరఫున, ఎస్ఎంసి కమిటీ తరఫున ప్రధాన దాత యాంజిలో గారిని ఘనంగా సన్మానించారు

# మండల టీడీపీ అధ్యక్ష,కార్యదర్శుల ఎంపిక

## అధ్యక్షునిగా నందరపు సన్యాసి నాయుడు,కార్యదర్శిగా పుప్పాల రమేష్





**మాడుగుల జులై 31 నవభూమి:** నియోజక వర్గ కేంద్రం మాడుగుల మండల టిడిపి నూతన అధ్యక్ష కార్యదర్శుల గా ఎంపికైన వారి పేర్లను మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రకటించారు. అధ్యక్షునిగా పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మను సొసైటీ అధ్యక్షుడు నందారపు సన్యాసి నాయుడు , ప్రధాన కార్యదర్శిగా మాడుగుల క్లస్టర్ ఇన్చార్జి గా ఉన్న పుప్పాల రమేష్ ను నియమించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎమ్మెల్యే అప్పగించిన బాధ్యతను పెద్దల సమక్షంలో సలహాలు సూచనలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు.రాబోయే పంచాయతీ ఎన్నికల్లో విజయం దిశగా పని చేస్తామని తెలిపారు.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కోసిగి.జులై30 (నవభూమి):** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో (సిఐటియు) ఆగస్టు 7వ తేదీన జరుగు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు మిన్నప్ప యూనిస్ భాష సిఐటియు ఉపాధ్యక్షులు వీరేష్ కోరారు .బుధవారం కోసిగి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని 2022 ఏరియర్స్ ఇవ్వాలని జీతాలు వ్యత్యాసం లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని బేసిక్ పే 46 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని బిల్ కలెక్టర్లు స్టోర్ అమాలీలు మీటర్ రీడర్లు కనీస వేతనం ఇవ్వాలి కంప్యూటర్ ఆపరేటర్లకు మరియు టెక్నికల్ అసిస్టెంట్లకు ఐస్కేల్ శాలరీ ఇవ్వాలి వారు డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు ఏడో తేదీన విజయవాడలో జరుగు ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గోపాల్ మరి స్వామి కత్తులయ్య పోతప్ప రామకృష్ణ భీమయ్య శేఖర్ హుస్సేనీ శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మిగనూరుకు కొత్త రైలు మార్గం

**ఎమ్మిగనూరు, జులై 30(నవభూమి):** ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గల మీదగా కొత్త రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి, కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ఢిల్లీలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మరియు కర్నూలు ఎంపీ బి. నాగరాజు, భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మీదుగా కర్నూలు నుంచి హొస్పెట్ వరకు ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఇదే అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను మంత్రి అశ్విని,కి అందజేశారు.
మంత్రాలయం స్టేషన్ రోడ్డు లైనును అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాలను ప్రోత్సాహమిచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ రైల్వే లైను వల్ల పరిశ్రమల విస్తరణ మరియు కొత్త పెట్టుబడుల ఆకర్షణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి, ప్రాంతీయ నిరుద్యోగిత తగ్గించడంతో పాటు స్థానికుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆ లేఖలో వివరించారు.అదే విధంగా ఎమ్మిగనూరు, ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ మరియు అత్యవసర సేవలు విరివిగా అందుబాటులోకి వస్తాయని కోరారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి

# అధికారుల సమన్వయం అవసరం

◆ నందవరం మండల స్థాయి సమీక్షా సమావేశం



**నందవరం, జూలై 30 (నవభూమి):** నందవరం మండలంలోని ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. బుధవారం నందవరం తహశీల్దార్ శ్రీనివాసలు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.సభలో మాట్లాడుతూ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధులు ముందుకు తెస్తూ, అధికారులు సమయానుకూల చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పులిచింత గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పైపులైన్ మరమ్మత్తుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.సమ్మర్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో రిసర్వే చేసిన ప్రాంతాల్లో 381 జాయింట్ ఎల్పీఎంలు ఉన్నాయని, భూసంబంధిత రికార్డులు సరిపోకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. జాయింట్ ఎల్పీఎంలు ఇద్దరు పక్షాలు కార్యాలయానికి వచ్చి అంగీకార పత్రాలు ఇస్తే వెంటనే సమస్యలను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు.కోర్టు కేసులు ఉన్న భూ వివాదాలపై మాత్రం తీర్పు వెలువడే వరకు చర్యలు తీసుకోవడం సాధ్యం



కాదని పేర్కొన్నారు.గతంలో ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు ఇప్పటికీ భూమి పొజిషన్ చూపించని ఘటనలు ఉన్నాయని గుర్తించి, తహశీల్దార్‌కు పూర్తి విచారణ జరిపి పొజిషన్ చూపించాలని ఆదేశించారు. ఇంకా ఇంటి స్థలం లేని వారు సచివాలయం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో స్మశానవాటికల కొరత ఉందని గుర్తించి, తగిన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీఓ పుల్లయ్య, ఏపీవో శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ,మండల విద్యాధికారులు,రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామ అభివృద్ధి శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తెదేపా మండల నాయకులు బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మగతి ఈరన్న గౌడ్, నందవరం మండల అధ్యక్షులు కాసిం వలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పుష్పవతి, రైస్ మిల్ నారాయణరెడ్డి, గజేంద్ర రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, ఐ టి డి పి మండల అధ్యక్షులు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు పాల్పడకుండా శ్రద్ధగా చదువుకోవాలి..అవగాహన సదస్సులు: ఎస్సై సి రాజేష్



**ఉప్పలగుప్తం (నవభూమి):**భీమనపల్లి ఉన్నత పాఠశాలలో మహిళల భద్రత శక్తి యాప్, సైబర్ నేరాలు, డ్రగ్స్ వంటి వాటిపై ప్రధానోపాధ్యాయులు నూకల సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఉప్పలగుప్తం మండల సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పిల్లలు నేరాలకు పాల్పడకుండా ఎలా అదుపు చేయాలని, సైబర్ నేరాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఉద్బోధించారు. నివాస ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం ఉన్నట్లయితే ఉపాధ్యాయులకు కానీ, గ్రామ మహిళా పోలీసులు కానీ తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నడింపల్లి పద్మనాభన్, వేటూరి వెంకటేశ్వరరావు, కామన మధుసూదన రావు, కరాటం ప్రసాద్, అనురాధ,జయలక్ష్మి,లలిత, గ్రామ మహిళ కార్యదర్శులు గౌశ్య, గీత తదితరులు పాల్గొన్నారు

# త్రీడీ కిడ్స్ స్టూడియోని ప్రజలందరూ ఆదరించాలి

## త్రీడీ కిడ్స్ స్టూడియో అధినేత నరేష్ కుమార్





**నెల్లూరు,జులై 30,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో ఓవెల్ జూనియర్ కాలేజ్ దగ్గర నూతన త్రీడీ కిడ్స్ స్టూడియోని ప్రారంభించామని.. ప్రజలందరూ త్రీడీ కిడ్స్ స్టూడియోకి విచ్చేసి ఆదరించాలని త్రీడీ కిడ్స్ స్టూడియో అధినేత నరేష్ కుమార్ కోరారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో ఓవెల్ జూనియర్ కాలేజ్ దగ్గర నూతన త్రీడీ కిడ్స్ స్టూడియో ప్రారంభానికి త్రీడీ కిడ్స్ స్టూడియో అధినేతలు నరేష్ కుమార్,ఆంథోనీలు పాల్గొని.. బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా త్రీడీ కిడ్స్ స్టూడియోని ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రీడీ కిడ్స్ స్టూడియో అధినేత నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ త్రీడీ కిడ్స్ స్టూడియోలో పలు రకాల త్రీడి బొమ్మలు,పోలీస్ స్టేషన్,హాస్పిటల్, బ్యాటరీ కారు,పల్లెటూరు వాతావరణం లాగా ఏర్పాటు చేసిన స్టాల్స్,ఆర్చ్ లు అన్ని కూడా ఈ స్టూడియోలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చిన్నపిల్లలకు గుర్తుండిపోయే విధంగా ఈ త్రిడి స్టూడియోలో ఫోటోలు తీసి.. ఆల్బమ్స్ సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు.ప్రజలందరూ చిన్నపిల్లలతో విచ్చేసి.. త్రీడీ కిడ్స్ స్టూడియోని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో త్రీడీ స్టూడియో సిబ్బంది,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షికి

# ఘననివాళులు అర్పించిన మంత్రి, ఎమ్మెల్యే

◆ పాత బస్టాండ్ వద్ద రూ.220 లక్షలతో ఆర్.సి.సి కాలవ నిర్మాణ పనుల ప్రారంభం

**అనంతపురం, జులై 30 నవభూమి బ్యూరో** :కళ్యాణదుర్గం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర గృహనిర్మాణ ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి అడుగడుగునా జననీరాజనం పలికారు. ముందుగా





కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే రెసిడెన్సికి చేరుకున్న మంత్రికి పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఆర్డీఓ వసంతబాబు, తదితరులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ లో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రికొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఆర్.సి ట్రస్ట్, అనంతపురం వారి ఆర్థిక సహకారంతో సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా 50 లక్షల రూపాయల అంచనా నిధులతో ఏర్పాటు చేయనున్న పనులను వాల్మీకి సర్కిల్ మరియు బస్టాప్ నిర్మాణాన్ని మంత్రి, ఎమ్మెల్యేలు భూమి పూజ చేసి ప్రారంభించారు.అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద 220 లక్షల రూపాయల అంచనా (15వ ఆర్థిక సంఘం మరియు మున్సిపల్ సాధారణ నిధులు) విలువతో ఆర్.సి.సి కాలవ నిర్మాణ పనులను మంత్రి, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, తహసీల్దార్ భాస్కర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.మంత్రికి ఘన స్వాగతం :అంతకుముందు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలంలో ఉన్న కర్ణాటక సరిహద్దులో మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారికి ఘన స్వాగతం లభించింది. హౌసింగ్ పీడీ శైలజ, ఐ.అండ్.పిఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి మంత్రికి పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ విజయభాస్కర్, తహసీల్దార్ బాలకిషన్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో సమర్థవంతమైన సేవలతో పాటు భద్రత

◆ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర రైల్వే మంత్రి



**దెందులూరు జులై 30 నవభూమి :** భారతీయ రైల్వేలు సమర్థవంతమైన సేవలతోపాటు భద్రత, అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని కాపాడే విధంగా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందని, అందుబాటు ధరలతో ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో ఈ ఛార్జీల హేతుబద్ధీకరణ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర రైల్వేలు, ఐటీ, సమాచార ప్రసారం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.భారతీయ రైల్వేలు టికెట్ ఛార్జీలు, రిజర్వేషన్ ఫీజులు, ప్లాట్‌ఫాం టిక్కెట్లు, పార్శిల్ రేట్లు తదితర సేవా ఛార్జీల హేతుబద్ధీకరణకు సంబంధించి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వేలు, ఐటీ, సమాచార ప్రసారం శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఐదేళ్ల విరామం అనంతరం 2025 జులై 1 నుండి రైల్వేలు టికెట్ ఛార్జీలను తక్కువ స్థాయిలో హేతుబద్ధీకరించాయని,స్లీపర్, 3%ూజ, 2ూజ%, జనరల్ తరగతులలో సగటు ఛార్జీల పెరుగుదల కిలోమీటరుకు 0.5 పైసల నుండి 2 పైసల మధ్య మాత్రమే ఉందని, జనరల్ తరగతిలో 500 కి.మీ. వరకు ఎలాంటి ఛార్జీ పెరుగుదల లేదని కేంద్ర మంత్రి తెలిపారు.ఏసి రిజర్వ్ తరగతిలో కిలోమీటరుకు 2 పైసలు, మెయిల్ ఎక్స్‌ప్రెస్ నాన్-ఏసి తరగతిలో కిలోమీటరుకు ఒక పైసా పెరిగిందని, భారతీయ రైల్వేలు 720 కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సేవలు కల్పిస్తున్నాయని కేంద్ర మంత్రి బదులిచ్చారు.ప్రయాణ సేవలపై 2023%-%24లో ప్రభుత్వ సబ్సిడీ రూ. 60,466 కోట్లు (సగటున 45%)గా ఉందని, టికెట్ ధర రూ.100 విలువైన సేవకు మారుగా ప్రయాణికులు సగానికి తక్కువగా అంటే సుమారుగా రూ.55 మాత్రమే చెల్లిస్తున్నారని, దివ్యాంగులు, 11 వర్గాల రోగులు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, రోజువారీ విద్యార్థులపై ప్రభావం నివారించేందుకు ఎం.ఎస్.టి, సబర్బన్ ఛార్జీలను పెంచలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.2020 జనవరి 1చివరిసారిగా ఛార్జీలు సవరించబడ్డాయని, ఏసి తరగతులకు కిలోమీటరుకు 4 పైసలు, మెయిల్ ఎక్స్‌ప్రెస్ నాన్-ఏసీకి 2 పైసలు, సాధారణ నాన్-సబర్బన్ తరగతికి ఒక పైసా చొప్పున ఛార్జీలు పెరిగాయని, సబర్బన్ టిక్కెట్లు, సీజన్ టిక్కెట్లపై ఎలాంటి పెరుగుదల లేదని కేంద్ర మంత్రి వెల్లడించారు.పెరిగిన ఆదాయాన్ని ప్రయాణీకులకు మెరుగైన సేవలు, సౌకర్యాలు, భద్రత, సమయపాలన అందించేందుకు వినియోగిస్తుందని, అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా స్టేషన్ల అభివృద్ధి, వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా సేవలు అందిస్తున్నామని, రైల్ మదద్, రైల్ యాప్, యుటిఎస్ మొబైల్ యాప్ లాంటి డిజిటల్ సదుపాయాల ద్వారా నేరుగా సేవలందిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

# డ్రైవర్లు క్షేమంగా ఉండాలంటూ డిపిఆర్ 116 దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



**దెందులూరు జులై 30 నవభూమి :** ప్రజా సేవకుడు డి పి ఆర్ జయహో రథసారథి వాసు ఏలేటి రవాణా రాష్ట్ర యూనియన్ కమిటీ సభ్యుడిగా ఉన్నటువంటి డ్రైవర్ డిపిఆర్ ఈరోజు ఒరిస్సాలో పూరి జగన్నాథ్ స్వామి దర్శనం చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ అనుకోకుండా వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఇప్పటికే కేరళ ఒరిస్సా మహారాష్ట్ర మధ్య గుజరాత్ అలాగే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు ఒరిస్సా రాష్ట్రాల్లోని ప్రాముఖ్య పుణ్యక్షేత్రాల్లో డ్రైవర్ల అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ప్రజా సేవకుడు గ్రామానికి చెందిన ధరణికోట పోతురాజు కోరుకున్నారు. డ్రైవర్లు డ్రైవర్ కుటుంబ సభ్యులను అందరిని కూడా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఇట్లు రాష్ట్ర యూనియన్ రవాణా వాసు ఏలేటి ధన్యవాదాలు తెలిపారు

# కాలిని ప్రజల సౌకర్యార్థం రోడ్డుకు స్థలాన్ని అందించిన వేగవరం క్రిస్టియన్స్ సిస్టర్స్ సంస్థ

**దెందులూరు జులై 30 నవభూమి :**"పేదల రోడ్డు కోసం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ చొరవ – గత వైసిపి పాలకుల అవివేకంతో తమ ఇళ్ళకి వెళ్ళే దారిలేక తీవ్ర ఇబ్బంది పడుతున్న 150 కుటుంబాల ప్రజలు – ఎమ్మెల్యే చింతమనేని అభ్యర్థనతో తమ దాతృత్వాన్ని చాటుకున్న వేగవరం లోని సిస్టర్స్ ఆఫ్ గుడ్ న్యూస్ సంస్థ ప్రతినిధులు – కాలనీలోని ప్రజల ఇంటికి రహదారి నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా కేటాయించడానికి అంగీకారం తెలిపిన సంస్థ ప్రతినిధులు – సిస్టర్స్ చూపిన దాతృత్వానికి అభినందనలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – దాదాపు కోటి రూపాయలతో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం ఉదయం ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక మండల రెవెన్యూ అధికారి, సిస్టర్స్ ఆఫ్ గుడ్ న్యూస్ సంస్థ ప్రతినిధులతోలి లికలిసి రోడ్డు నిర్మాణ పనుల అంచనా వివరాలు పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ఎమ్మెల్యే చూపిన చొరవకు కృతజ్ఞతలు తెలిపిన 150 కుటుంబాల ప్రజలు.కనీస నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లుగా చెబుతూ భూ సేకరణ పేరుతో కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడి గత వైసిపి ప్రభుత్వం పేదలను దగా చేసిందని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మూడు సెంట్లు నివాస స్థలము ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని దెందులూరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేదవాడికి కూడా సొంత ఇంటి కల సాకారం అయ్యేందుకు తాను అన్ని విధాల అండగా నిలుస్తానని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర తెలిపారు.దెందులూరు మండలం వేగవరం గ్రామం వద్ద గత వైసిపీ ప్రభుత్వంలో పేదలకు కేటాయించిన కాలనీలోనీ ప్రజలకు కనీసం వారి ఇంటికి చేరుకోవడానికి సరైన మార్గం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, పేదలకు సరైన ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి కనీసం అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించాల్సినటువంటి బాధ్యతను కూడా గత వైసిపి పాలకులు విస్మరించడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఇదేవిధంగా అనేకచోట్ల పేదలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయని, కనీస మౌలిక వసతులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్ల స్థలాల పేరుతో పేద ప్రజలను మోసం చేసిన జగనన్న కాలనీల పేరును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పేరును మారుస్తూ "ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ నగర్ " గా వాటికి పేర్కొనడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేస్తూ పేదలకు మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.వేగవరం లో ఉన్న 150 మంది పేద ప్రజల నివసించే ఇళ్లకు రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నామని అందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూమిని కేటాయిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకున్న సిస్టర్స్ ఆఫ్ గుడ్ న్యూస్ సంస్థ ప్రతినిధులను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. దాదాపు కోటి రూపాయలతో అతి త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మండల రెవెన్యూ అధికారి బత్తుల సుమతి, ఆర్.సి.యం విచారణ సంస్థల వికార్ జనరల్ ఫాదర్.బాల సహా పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సిస్టర్స్ ఆఫ్ గుడ్ న్యూస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



నవభూమి

www.navabhoomi.in

8 | విజయవాడ | గురువారం | 31 । జులై,2025




## రోకలిబండతో కొట్టి భార్యను హతమార్చిన భర్త

**కోసిగి.జులై30 (నవభూమి)** భర్త తను కట్టుకున్న భార్యను రోకలి బండ తో కొట్టి హతమార్చిన సంఘటన బుదవారం నాడు కోసిగి మండలంలోని చిన్న బొంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటింబికులు తెలిపిన వివరాల మేరకు చిన్న బొంపల్లి గ్రామానికి చెందిన దుద్ది నరసింహులు తో మంత్రాలయం మండలం బసపురం గ్రామానికి చెందిన రామలక్ష్మికి చాలా ఏళ్ల క్రితమే వివాహం అయింది.అయితే వీరికి నలుగురు సంతానం,వీరు ఎక్కువగా బెంగళూరుకు కు వలస వెళ్లి జీవనం గడుపుతూ ఉంటారు.అయితే గత 15 రోజుల క్రితం నరసిములు ఆరోగ్యం బాగాలేదని మతిస్థిమితం సరిగా లేదని బెంగళూరు నుండి సొంత గ్రామమైన చిన్న బొంపల్లి కి రావడం జరిగింది. అయితే మతిస్థిమితం లేని నరసింహులు మద్యం మత్తులో భార్యతో గొడవ పడి రొకలి బండతో కొట్టడంతో రామలక్ష్మి తలకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆటోలో గాయలై న రామలక్ష్మి ని చికిత్సకై కోసిగి ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. అయితే అప్పటికే కొనఊపిరితో ఉన్నరామ లక్ష్మి ఆటోలోనే మార్గమధ్యంలో నే చనిపోయింది.అయినప్పటి కోసిగి ఆసుపత్రికి తీసుకురావడంతో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలపడంతో అదే ఆటోలో మృతి చెందిన రామలక్ష్మిని చిన్న బొంపల్లి గ్రామానికి తీసుకెళ్లారు. జరిగిన సంఘటన విషయం గ్రామంలో తెలియడంతో మృతి చెందిన రామలక్ష్మిని చూడడానికి తండోపతండాలుగా గ్రామ ప్రజలు వెళ్లడం జరిగింది.విషయం తెలుసుకున్న పోలీసులు జరిగిన సంఘటన పై విచారిస్తున్నట్లు తెలిసింది.

# చంద్రబాబు పచ్చి మోసగాడు

◆ 1999 నుండి చంద్రబాబు అబద్ధాలు చెబుతూనే ఉన్నాడు ◆ సూపర్ సిక్స్ లేదు సూపర్ సెవెన్ లేదు ◆ పరిటాల కుటుంబాన్ని ఓడించడమే తమ లక్ష్యం



**అనంతపురం జూలై 30 నవభూమి బ్యూరో :** చంద్రబాబు నాయుడు పచ్చి మోసగాడు. 1999 సంవత్సరం నుండి ప్రతి సాధారణ ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలిచ్చి మోసం చేస్తూ ఉన్నాడు . 2024 సంవత్సరంలో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చారని సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలైనా ఒక పెన్షన్ పథకం తప్ప ఇంకో పథకం అమలు చేయలేదని చంద్రబాబుకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని వైసీపీ నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. అనంతపురం నగర సమీపంలో ఎస్ జే ఆర్ కళ్యాణ మండపంలో వైసిపి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ బోయ మంగమ్మ, వైసీపీ నేత కురుబ నాగన్న, రాప్తాడు వైసిపి నేత తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఐ డి సి చైర్మన్ బుక్కచెర్ల నలపరెడ్డి, జడ్పీటీసీ చంద్రశేఖర్, రాప్తాడు నియోజకవర్గ వైసిపి మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, బండి పవన్, చెన్నె కొత్తపల్లి మెట్టు గోవింద్ రెడ్డి, రాప్తాడు వైసిపి నేత వెన్న పూస రవీంద్రారెడ్డి, పేరూరు నాగిరెడ్డి, కురుబ లింగమయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. సూపర్ సిక్స్ పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆ పథకంలో కూడా రాష్ట్రంలో మూడు లక్షల వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు తీసివేశారు అన్నారు. తల్లికి వందనం పథకంలో కొంతమంది తల్లులకు మాత్రమే తల్లికి వందనం పథకం ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి ఏటా 85 లక్షల మంది తల్లులకు అమ్మ ఒడి పథకాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. గ్యాస్ సిలిండర్లు అరకొరగా ఇస్తున్నారన్నారు.ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. రైతులకు రైతు భరోసా ఇంతవరకు అందలేదన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఒక సంవత్సరం పాటు ఇవ్వలేదన్నారు. 1994 సంవత్సరం నుండి గత 25 సంవత్సరాలుగా పరిటాల కుటుంబం ఎమ్మెల్యేలుగా గెలిచినప్పటికీ పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. పరిటాల కుటుంబం వందమంది రెడ్లను హత్య చేయించడం జరిగిందన్నారు. ధర్మవరంలో కూటమి ప్రభుత్వానికి చెందిన అరవింద రెడ్డిని వందమంది రెడ్లను చంపారని అన్నందుకు ఆయనను పరిటాల వర్గీయులు విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగిందన్నారు. అరవింద రెడ్డి కాళ్ళను విరగ్గొట్టడం జరిగిందన్నారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో పరిటాల కుటుంబం వారి వర్గీయులు అక్రమంగా దోచుకు తింటున్నారన్నారు. అక్రమంగా ఇసుక రవాణా, భూమాఫియా చేయడంతో పాటు విచ్చల విడిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ధర్మవరంలో అపార్ట్మెంట్లు కట్టిన బిల్డింగ్లు కట్టిన, వెంచర్లు వేసినా అక్రమంగా పరిటాల కుటుంబం డబ్బులను వసూలు చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజవర్గంలో ఎమ్మెల్యే తమ్ముళ్లు , వారి బంధువులు అక్రమంగా కోట్లకు సంపాదిస్తున్నారన్నారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో కురుబ లింగమయ్యను ఎమ్మెల్యే బంధువులు దారుణంగా హత్య చేయడం జరిగిందన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాపిరెడ్డిపల్లి పర్యటనకు వచ్చినప్పుడు ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా వచ్చినప్పుడు ఆ జనాధారణ చూడలేక పరిటాల కుటుంబం తమపై అక్రమ కేసులు బనాయించడం



జరిగిందన్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. రాప్తాడు నియోజవర్గంలో 2019 నుంచి 2024 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నానని ఐదేళ్లలో ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు సొంత నిధులతో ప్రతి గ్రామంలో రోడ్లు వేయించడం ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. 2008లో ఒక ట్రస్టును ఏర్పాటుచేసి రామగిరి, కనగానపల్లి, చెన్నె కొత్తపల్లి మండలాల్లో రైతులకు వేల సంఖ్యలో బోర్లు వేయడంతోపాటు రైతులకు గొర్రెలు అందించడం జరిగిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తమ ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో డి బి టి ద్వారా ప్రజలకు రెండు లక్షల 82,000 కోట్లు ప్రజల ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మేదరి కులస్తులను ఎస్సీలుగా గుర్తించాలి



**నెల్లూరు,జులై 30,(నవభూమి)::**మేదరి కులస్తులు అభివృద్ధి చెందాలంటే.. ఎస్సీలుగా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. మేదరి కులస్తులను ఎస్సీలుగా గుర్తించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు మేదరి (మహేంద్ర) సంఘం రాష్ట్ర అధ్యక్షులు జురిగే మస్తాన్ రావు డిమాండ్ చేశారు.మేదరి (మహేంద్ర) సంఘం నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవాన్ని నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా మేదరి (మహేంద్ర) సంఘం రాష్ట్ర అధ్యక్షులు జురిగే మస్తాన్ రావు,గౌరవ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి నాగేంద్ర, కోశాధికారి సిరిగిరి మంగారావు,పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొని... .మేదరి (మహేంద్ర) సంఘం నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా కోలే సుబ్రహ్మణ్యం,ప్రధాన కార్యదర్శిగా కోనరాజా,కోశాధికారిగా చింతల చిన్న రాయుడు,పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని.. నూతన కార్యవర్గం సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మేదరి (మహేంద్ర) సంఘం రాష్ట్ర అధ్యక్షులు జురిగే మస్తాన్ రావు మాట్లాడుతూ మేదరి కులస్తులు చాలీచాలని సంపాదనతో జీవనం సాగిస్తున్నారన్నారు.అంతేకాకుండా అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉన్నామన్నారు. ప్రభుత్వాలు మారుతున్న మేదరి కులస్తులు అభివృద్ధి చెందడం లేదన్నారు.మేదరి కులస్తులను ఎస్సీలుగా గుర్తిస్తామని.. 2014 సంవత్సరంలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.మేదరి కులస్తుల కోసం ఒక ఎకరా స్థలాన్ని తెలంగాణ రాష్ట్రంలో కేటాయించారన్నారు.అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఒక ఎకరా స్థలాన్ని కేటాయించి.. కమ్యూనిటీ అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్,మ్యారేజ్ హాల్,ఎడ్యుకేషన్ బిల్డింగ్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి కోరారు.ఇంకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి.. మేదరి కులస్తులను ఎస్సీలుగా గుర్తించాలని కోరారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. మేదరి (మహేంద్ర) సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు కోలే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మేదరి (మహేంద్ర) సంఘంలో తనను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకులకు, కమ్యూనిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.మేదరి కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మేదరి (మహేంద్ర) సంఘం రాష్ట్ర నాయకులు,నెల్లూరు జిల్లా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో ఉన్న సమస్యలు పరిష్కరించండి:అన్వర్ బాషా

**అనంతసాగరం-నవభూమి :** ఓటర్ జాబితాల మీద అభ్యంతరాల గురించి ఆత్మకూరు ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్ డి ఓ అధ్యక్షతన నియోజకవర్గం స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు . అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ప్రతినిధిగా అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా పాల్గొని తగు సమస్యలగురించి మాట్లాడారు.అనంతసాగరం గ్రామపంచాయితీ స్థాయిలో వార్డుల విభజన సరిగా లేదని ఓటర్ జాబితాలో ఉండే సంఖ్యల ను బట్టి వార్డు విభజన చేశారని,ఒక వార్డుకు ప్రాదేశిక ప్రాంతం కేటాయించలేదని అన్నారు.వార్డు మెంబర్ కు ప్రాదేశిక ప్రాంతం వరకు వార్డు కేటాయిస్తే ఆ వార్డులో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అవకాశయం ఉంటుందన్నారు. ఒక కుటుంబంలో ఐదు మంది ఓటర్లు ఉండే వారు తల ఒక వార్డులో ఉంటున్నారని అలకుండా ఒక కుటుంబంలో ఉండే ఓటర్ల ను ఒకే వార్డులో ఉంచాలని అన్నారు. ఇదే పరిస్థితి ఎంపీటీసీ స్థాయిలో కూడా ఉందని అన్నారు.అలగే చనిపోయిన వారిని, ఇతర గ్రామంలో నివసిస్తూ డబుల్ ఎంట్రీ గా ఉన్న ఓటర్లను తొలగించాలని అన్నారు. ఆర్ డి ఓ స్పందిస్తూ గ్రామస్థాయిలో పంచాయితీ వార్డుల విభజన చేసే క్రమంలో వార్డు మెంబర్ కు ప్రాదేశిక ప్రాంతం ఉండే విధంగా వార్డుల విభజన చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన

## ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ,పార్థ సారధి

◆ అనంతపురం జిల్లా రహదారి సమస్యలపై వినతి పత్రాలు అందజేసిన ఎంపీలు



**అనంతపురం జూలై 30 నవభూమి :**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని మర్యాదపూర్వకంగా కలిసి, అనంతపురం జిల్లాలో అభివృద్ధికి అవసరమైన ప్రధాన రహదారి సమస్యలు, రద్దీ, ప్రమాదాల నివారణ, పరిశ్రమలకు కనెక్టివిటీ పెంచే మార్గాల గురించి వివరంగా చర్చించి, వాటిపై చర్యలు తీసుకోవాలని వినతులు చేశారు.హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి (%చీన%-44) విస్తరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర రహదారి శాఖను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ రహదారి రెండు రాష్ట్రాలకు ముఖ్యమైన ఐటీ, ఆర్థిక కేంద్రాలను కలుపుతున్నప్పటికీ, ఇప్పటికీ నిర్మాణం ప్రారంభం కాలేదు. తాను ఎంపీగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే 50-60 ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ఇది ఎంతో ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రస్తుత నాలుగు లైన్ల రహదారి తీవ్ర రద్దీని ఎదుర్కోలేకపోతున్నదని, ప్రమాదాలు, ఆలస్యం, ఇంధన వ్యయం పెరిగిపోతున్నాయని వివరించారు. బ్లాక్ స్పాట్ పరిష్కారం, భద్రత చర్యలు, మొక్కల వేయడం వంటి సహాయక చర్యలు కూడా నిలిచిపోయిన నేపథ్యంలో వెంటనే 6 లైన్ల విస్తరణ లేక ఎక్స్ప్రెస్వే అవసరమని అభ్యర్థించారు.2. అనంతపురం జిల్లాలోని సింగనమల క్రాస్ వద్ద వెహికల్ అండర్పాస్ నిర్మాణాన్ని తక్షణమే ప్రాజెక్టులో చేర్చాలని కేంద్రాన్ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ ప్రాంతం ట్రాఫిక్గా బాగా నిండిపోయి, ప్రమాదాల కేంద్రంగా మారిందని, ఇటీవలి రోజులలో కొద్ది రోజుల్లోనే ప్రాణనష్టం సంభవించిందని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థులు, రైతులు, పెద్దల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో రోడ్డు ప్రమాదాల ప్రమాదం పెరిగిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ పూర్తయ్యేలోగా దీనిని చేర్చితే తక్కువ ఖర్చుతో భద్రత కల్పించవచ్చని, ప్రజల బాగోగుల కోసం దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. - 3. అనంతపురం జిల్లాలో 7 కీలక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతూ ఎంపీ వినతిపత్రం అందజేసారు. ఈ ప్రాజెక్టుల్లో ముఖ్యంగా: 1. కర్నూల్ జిల్లా యెమ్మిగనూరు నుండి అనంతపురం జిల్లాలోని మడకశిర వరకు రహదారి అభివృద్ధి. 2. %చీన-544ణ% పొడిగింపు అనంతపురం నుండి చిత్రదుర్గ వరకు 3. %చీన%-44 లో బ్లాక్స్పాట్ పరిష్కారం. 4. %చీన%-67 గుత్తి నుంచి తడిపత్రి వరకు పూర్తి చేయడం. 5. గుత్తి %-%ఆదోని%-%మంత్రాలయం రోడ్ అభివృద్ధి. 6. నయనపల్లి నుండి బతలపల్లి వరకు, ధర్మవరం వరకు రోడ్. 7. అనంతపురం ఈస్ట్ బైపాస్ ద్వారా %చీన-544ణ% నుండి %చీన%-42 వరకు కనెక్టివిటీ. ఈ ప్రాజెక్టులు రైతులు, %మీావీజుం%, పరిశ్రమలు, ట్రాన్స్పోర్టు అభివృద్ధికి ఎంతో కీలకమని ఎంపీ వివరించారు.4. యలహంక (బెంగళూరు) నుండి సోమందేపల్లి (ఆంధ్రప్రదేశ్)లి వరకు ఉన్న 120 కిమీ రహదారిని అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు. %ఖఔ×చీ% సిటీ (డొడ్డబళ్లాపుర్):లి టెక్స్టైల్, తయారీ పరిశ్రమలకు కేంద్రం.గౌరిబిదనూరు:లి చిన్నతరహా పరిశ్రమల కేంద్రంగా మారుతోంది.హిందూపురం:లి పెద్ద ఎత్తున టెక్స్టైల్, ఉక్కు, సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి.పెనుకొండ:లి %ఖ×రూ% మోటార్స్, %దీజూ, చీూూ×చీ% వంటి కీలక పరిశ్రమలు ఉన్నాయి- ఈ రహదారి అభివృద్ధితో రవాణా, వాణిజ్యం, ఉపాధి, యాత్రికులకు వెసులుబాటు వంటి అనేక లాభాలు లభిస్తాయని చెప్పారు. ఈ మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.

## బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రత చర్యలు తీసుకోవాలి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో బుధవారం ప్రత్యేకంగా బ్యాంకు అధికారులతో పోలీస్ అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. బ్యాంకులు, ఏటీఎం ల వద్ద తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా చీరాల 1వ పట్టణ, 2వ పట్టణ, రూరల్ మరియు వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు అధికారులతో చీరాల పాపరాజు తోట లో ఉన్న బాపనమ్మ కళ్యాణ మండపంలో డిఎస్పీ శ్రీ మోయిన్ నేతృత్వంలో సమావేశం నిర్వహించబడింది. చీరాల డిఎస్పి మోయిన్ మాట్లాడుతూ ప్రతి బ్యాంకు, ఏటీఎం కేంద్రంలో ఉన్న సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేసే విధంగా చూసుకోవాలని, సీసీ కెమెరాల డాటాను కనీసం 30 రోజుల పాటు భద్రపరచాలనీ, బ్యాంక్ అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో ఏటీఎంల వద్ద లైటింగ్, భద్రతా సిబ్బంది ఉండేలా చూడాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు గమనించినపుడు వెంటనే 112/100 నెంబరుకు సమాచారం అందించాలనీ తెలిపారు. అత్యవసర పరిస్థితిలో పోలీసుల సహాయం పొందేందుకు సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లు బ్యాంక్, సెక్యూరిటీ సిబ్బంది వద్ద ఉండాలన్నారు. ప్రజల ఆస్తిని, ధనాన్ని కాపాడటంలో పోలీసు, బ్యాంకు అధికారుల సమష్టి బాధ్యత ఎంతో కీలకమని పేర్కొన్నారు. బ్యాంకుల భద్రతా ప్రమాణాలు మరింత బలోపేతం కావడానికి అనుకూలంగా ఇలాంటి సమీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్ కోసమే కూటమి ప్రభుత్వం రూ. 8700 కోట్లతో తల్లికి వందనం అమలు

**అనంత పురం జూలై 30 నవభూమి :**పేద విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా రూ.8700 కోట్ల ను తల్లి ఖాతాలో జమ చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కృష్ణాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన అప్ప స్వామి నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గం లోనీ అన్ని గ్రామాల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. నియోజవర్గం లో సుమారు రూ.26కోట్లతో 610 సీసీ రోడ్లను నిర్మించామని అన్నారు.ప్రజల కష్టాలను అలకించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని గుర్తు చేశారు. భగవాన్ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని , వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని ఒకరికి మాత్రమే పరిమితం చేశారని తల్లి ప్రేమ అందరికీ పంచాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు తల్లి ఖాతాలో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి మంచి పథకం లేదని కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే అమలవుతొందని వెల్లడించారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు తొలివిడత 7000 రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులకు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో పుట్టపర్తి నియోజవర్గాన్ని అభివృద్ధి లో అగ్రభాగాన నిలబెడతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే పేదల పార్టీని పేర్కొన్నారు. పేదలకు ఐదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 378 కోట్లతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి నేతృతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా సమగ్ర త్రాగినీటి పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. పార్టీకి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అందుకు ఉదాహరణగా సహకార సొసైటీ చైర్మన్ గా అప్ప స్వామి నాయుడు, డైరెక్టర్లుగా ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి లకు నామినేటెడ్ పోస్టులు లభించాయని గుర్తు చేశారు. పార్టీకి పనిచేసిన వారికే కట్టం కడతామని పక్కన పెట్టి తీరుతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ ప్రాంత ప్రజలకు నా ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు డైరెక్టర్లు ఆంజనేయులు శ్రీనివాసరెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా శాలువ తో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇటీవల గసికవారిపల్లికి చెందిన రైతు దేరంగుల వెంకటరమణ ప్రమాద శావత్తు మృతి చెందడంతో బీమా కంపెనీ నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయలను సొసైటీ బ్యాంకు ద్వారా ఆర్థిక చెక్కును వెంకటరమణ భార్య దేరంగుల చెన్నమ్మకు ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గంగాధర్ సొసైటీ సీఈవో రామాంజనేయులు బుక్కపట్నం సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ , గూనీపల్లి సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు సయ్యద్ బాషా, పాముదుర్తి సర్పంచ్ కృష్ణమూర్తి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ నారాయణస్వామి, నరేష్, చంద్రశేఖర్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కృష్ణాపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. కృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అక్కడే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు వస్తున్న రోగుల సంఖ్యను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిల్వ ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ





ఆసుపత్రిలో సౌకర్యాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

# నిండుకుండలా పులిచింతల

**సత్తెనపల్లి-నవభూమి:** ఎగువన నాగార్జునసాగర్ నుంచి వస్తున్న వరదతో పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. 41.58 టీఎంసీల నీరు చేరడంతో 12 గేట్లను మూడు అడుగులకు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువనున్న ప్రకాశం బ్యారేజీకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 3,01,167 క్యూసెక్కులు ఉంది. గంట గంటకూ సాగర్ నుంచి ప్రవాహం పెరుగుతోందని పులిచింతల ప్రాజెక్టు డీఈ వెంకట్ తెలిపారు. జూలై ఆఖరుకే పులిచింతల ప్రాజెక్టు నిండటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భారీగా వరద వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తి సముద్రంలోకి నీటిని విడుదల చేస్తున్నారు. నదీ తీరాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 94,679 క్యూసెక్కులు ఉందని, ఇది 3 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని తెలిపింది. కాగా.. శ్రీశైలం డ్యాంకు వరద పోటెత్తుతోంది. జూరాల, సుంకేసుల నుంచి 2,89,670 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వచ్చి చేరుతోంది. దీంతో 8 స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు 2,16,520 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 33,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం ద్వారా 30,643 క్యూసెక్కులు మొత్తం 3,02,478 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 2,82,364 క్యూసెక్కుల వరద చేరుతోంది.



## గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐలు జగనన్న నాయకత్వానికి అండగా

### ప్రవాసాంధ్రుల మద్దతుతో బలోపేతం అవుతున్న వైఎస్‌ఆర్సీపి



**అనంతపురం జూలై 30 నవభూమి :**తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్సీపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్‌ఆర్సీపి ప్రవాస భారతీయుల నేతలు, ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయంతో కలిశారు. ప్రవాసాంధ్రుల మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్లోబల్ స్థాయిలో బలాన్ని ఇస్తోందని, పార్టీ పునర్నిర్మాణంలో ప్రవాసాంధ్రుల పాత్ర చాలా కీలకమని జగనన్న పేర్కొన్నారు. ప్రవాస నాయకులు తమ అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డికి వెల్లడించారు. ప్రజాపాలనను మళ్లీ రాష్ట్రానికి తీసుకురావాలన్న సంకల్పంతో ఈ నేతలు తమ అభిప్రాయాలు, ఆలోచనలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్‌ఆర్‌ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి, పాల్గొన్న ప్రవాస నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారామిరెడ్డి %-% డల్లాస్, యు.ఎస్.ఏ, మధు శ్రీధర్ %-% యునైటెడ్ కింగ్‌డమ్, చాళుక్య రెడ్డి %-% యునైటెడ్ కింగ్‌డమ్, హుస్సేన్ %-% యునైటెడ్ కింగ్‌డమ్, గుణశేఖర్ %-% కెనడా, అభిలాష్ %-% కెనడా, రమేష్ పనాటి %-% న్యూజిలాండ్, ప్రసన్నకుమార్ రెడ్డి %-% ఆస్ట్రేలియా, ఇలియాస్ %-% గల్ఫ్ కన్వీనర్, సయ్యద్ అక్రం %-% దుబాయ్, గుడురు కోటేశ్వర రెడ్డి %-% దుబాయ్, షేక్ అబ్దుల్లా %-% దుబాయ్, అరుణ్ చక్రవర్తి %-% దుబాయ్, చిన్న నాగముని గుండ్లూరు %-% దుబాయ్ , షా హుస్సేన్ %-% కువైట్ పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్‌పై దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు





**బాపట్ల - నవభూమి :** మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలో బుధవారం ఉదయం నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను పారిశుద్ధ్య విభాగ అధికారులు కొనసాగించారు. మున్సిపల్ కమిషనర్ స్వయంగా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ,ఫాన్సీ దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలపై దాడులను ముమ్మరం చేశారు. సుమారు 70 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 7వేల రూపాయల అపరాధ రుసుమును వసూలు చేశారు. ప్రతిరోజు దాడులు చేస్తున్నప్పటికీ ప్రసార సాధనాల ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇకపై అమ్మకాలు చేస్తున్న దుకాణాలను గుర్తించి సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ తనిఖీల లో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**అనంతపురం** స్థానిక ఎన్నికల్లో సాధారణ కార్యకర్తలు అసాధారణ ప్రతిభ ను చూపిస్తూ బిజెపి గెలుపు కోసం పోరాడాలన్నారు. బిజెపి శ్రేణులు ప్రజల ఇంటి తలుపు తట్టి మీ ఇంటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చారని చెప్పాలన్నారు. నరేంద్ర మోడీ ఏవిధంగా వచ్చారంటే గ్రామాలకు గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు వేయడం ద్వారా, రైల్వే స్టేషన్ లు అభివృద్ధి ద్వారా వచ్చారని అదేవిధంగా ప్రతి ఇంటి కి రేషన్ ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులు వద్ద కు, ప్రతి ఇంటి కి గ్యాస్, బ్యాంకు ఖాతాలు ఏర్పాటు ద్వారా ప్రతి ఒక్కరిని నరేంద్ర మోడీ కలిసారన్న విషయం వివరించాలన్నారు. అనంతపురం అభివృద్ధి కి బిజెపి మరింత ప్రయత్నం చేస్తుందన్నారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా కిసాన్ రైలు ను అనంతపురం నుండి ప్రారంభించి న విషయం గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం లో ఎన్ డి ఎ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ అభివృద్ధి ప్రారంభం అయిందన్నారు. కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు వంటి అంశాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎమ్మెల్యే పార్థసారథి బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిజిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, జంగం రెడ్డి అంకాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నేత కణంపల్లి చిరంజీవి రెడ్డి, లలిత్ కుమార్, ఓలేటి రత్నమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, డైరెక్టర్ కురుబ కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను అప్రమత్తం చేయాలి





**బాపట్ల - నవభూమి :** వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం కొల్లూరు, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆయన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రకాశం బ్యారేజీకి అధిక సంఖ్యలో వరదనీరు వస్తుండటం వలన వరదల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో నీటిమట్టం పెరుగుతున్నందువలన, అక్కడి నుండి నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్నారని ఆయన తెలిపారు. ప్రకాశం బ్యారేజీలో ప్రస్తుతం 87 వేల క్యూసెక్కుల నీరు ఉన్నదని అది ఏ సమయంలోనైనా 3 లక్షలకు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రవాహం వలన ఎటువంటి ప్రమాదం లేదని ఆయన అన్నారు. డామ్ లన్ని పూర్తిగా నిండు జలకలతో ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాకాలం వచ్చి కేవలం 40 రోజులు మాత్రమే గడిచినదని,ఇంకా వర్షాకాలం రెండు నెలలు పైన ఉన్నందున ఏ సమయంలోనైనా వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు పడినట్లయితే ఏ సమయంలోనైనా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అధికారులకు ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, అధికారులందరూ ప్రధాన కార్య స్థానం లోనే నివాసం ఉండాలని ఆయన అన్నారు. కృష్ణానది బాపట్ల జిల్లాలో చిలువూరు లంక దగ్గర ప్రవేశించి రేపల్లెలో లంక వాణి దిబ్బ దగ్గర సముద్రంలో కలుస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో 67 కిలోమీటర్లు కరకట్ట ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కరకట్టు కు గత సంవత్సరం 11 లక్షల 43 వేల క్యూసెక్కుల వరద నీరు రావడం వలన లంక గ్రామాలన్ని నీటముడిగాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకొని ఒక్క ప్రాణం నష్టం కూడా జరగకుండా చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. జిల్లాలో విస్తరించిన 67 కిలోమీటర్ల కరకట్టపై ప్రతి 2 కిలోమీటర్లకు ఒక ఇంజనీర్, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసు సిబ్బందికి విధులు కేటాయించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు. ఈ సిబ్బంది వారికి కేటాయించిన 2 కిలోమీటర్ల కరకట్టు పై పర్యవేక్షిస్తూ, కరకట్టు ఎక్కడ బలహీనంగా ఉందో గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. బలహీనంగా ఉన్న కరకట్టు ను బలోపేతం చేయడానికి రిజర్వ్ కన్జర్వేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేపల్లె డివిజన్లో లంక గ్రామాల్లో 30 నివాస ప్రాంతాలు ఉన్నాయని, అందులో 30 వేల మంది ప్రజల నివసిస్తున్నారని, 9 వేల కుటుంబాలు ఉన్నాయని ఆయన అన్నారు. ముందుగా రిలీఫ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. కరకట్టు దగ్గరలో నివసించే ప్రజల్లో చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు, రోగులు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారో ఆ లెక్కల ప్రకారం వారిని రిలీఫ్ సెంటర్లో ఎంతమంది ఉంచాలో ముందుగా వాటి లెక్కలను సిద్ధం చేయాలన్నారు. రిలీఫ్ కేంద్రాలలో మంచినీటి వసతి, అక్కడ వారికి కావలసిన వసతులను సిద్ధం చేయాలన్నారు. వారిని రిలీఫ్ కేంద్రాలకు తీసుకొని వెళ్ళటానికి రవాణా సౌకర్యాలను కూడా ముందుగా చూడాలన్నారు. రిలీఫ్ సెంటర్లో ఒక మండల అధికారి,సచివాలయ సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరకట్టు పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి ఆహార పదార్థాలు అందించుటకు ప్రతి 30 మందికి ఒక చిన్న బోటు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు వరదల గురించి తెలియజేసి వారికి అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు. మొదటి ప్రమాద హెచ్చరిక వెలుబడిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని పిలిపించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డిఓ కు సూచించారు. ప్రతి లంక గ్రామంలో 25 మంది జి ఎస్ డబ్ల్యూ సిబ్బంది, 10 మంది పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు ఏ సమయంలో వచ్చిన ఎటువంటి ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా గత వరదల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏ పొరపాటు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరదల అనంతరం తీసుకోవలసిన చర్యలు గురించి కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండల సర్పంచులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఈసారి వరదలు వచ్చిన వెంటనే ప్రజలందరూ రిలీఫ్ సెంటర్ లకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సర్పంచులు కలెక్టర్ కు తెలిపారు. గత వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారము కొంతమందికి ఇప్పటివరకు అందలేదని, వాటిని వెంటనే మంజూరు చేయాలని వారు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. చౌక ధర దుకాణాల డీలర్లు వారికి ఇచ్చిన బియ్యమును త్వరగా పంపిణీ చేయాలని, రాబోవు నెలకు సంబంధించి ముందుగా బియ్యం అందజేయడం జరుగుతుందని, వాటిని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చౌకధర దుకాణా డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అమీర్ భాష, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, రేపల్లె ఎమ్మార్వో శ్రీనివాసరావు, కొల్లూరు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు ఎమ్మార్వో శ్రీనివాస రావు, రేపల్లె డివిజన్ ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఎఈ లు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్‌ల కోసం 'కియా'పైనా వేధింపులు



**అమరావతి బ్యూరో జూలై 30 నవభూమి :**తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడారు. పొలిటికల్ గవర్నెన్స్ పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. తన పార్టీ వారికే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పడం దుర్మార్గం కమీషన్లు, కాంట్రాక్టుల కోసం పారిశ్రామికవేత్తలను తరిమేస్తున్నారు.- సంపద సృష్టించకపోగా రాష్ట్ర సంపదను పంచుకు తింటున్నారు అని మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని పరిశ్రమలపై కాంట్రాక్ట్‌లు, కమీషన్ల కోసం కూటమి నేతలు చేస్తున్న దౌర్జన్యాలతో పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితిని కల్పిస్తున్నారని మాజీ ఎంపీ, వైయస్ఆర్‌సీపీ పీఏసీ సభ్యుడు తలారి రంగయ్య మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాయలసీమలోని కియా కంపెనీపైన కూడా తాజాగా కూటమి నేతలు కాంట్రాక్ట్‌లన్నీ తమకే ఇవ్వాలంటూ చేస్తున్న వేధింపులతో సంస్థ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో సిమెంట్, సోలార్, పంప్డ్ విద్యుత్ ప్రాజెక్ట్‌లు, ఇప్పుడు కియా ఇలా ప్రతి దానిని వదిలిపెట్టకుండా కూటమి నేతలు చేస్తున్న వేధింపులు, దాడులతో పరిశ్రమలు మూతపడటమో, ఇక్కడి నుంచి తరలించుకుని పోవడమో తప్పదనే భావన కలుగుతోందని ధ్వజమెత్తారు. ఇదేనా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తానంటున్న విజనరీ చంద్రబాబు పాలన అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే... పెట్టుబడులు తెచ్చే విధానం ఇదేనా.? కూటమి ప్రభుత్వం వచ్చాక సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పిన మాటలన్నీ అబద్ధాలని తేలిపోయింది. సంపద సృష్టించకపోగా ఉన్న సంపదను విచ్చలవిడిగా పంచుకుని తింటున్నారు. ఇసుక, మట్టి, క్వార్ట్జ్, లిక్కర్, ఉద్యోగాలు, కాంట్రాక్టులు.. ఏదీ వదలకుండా దోచేస్తున్నారు. ఇవి చాలదంటూ పరిశ్రమలపైన కూడా కూటమి నేతలు దృష్టి సారించారు. అన్ని పరిశ్రమల్లోనూ తమకే కాంట్రాక్ట్‌లు, కమిషన్లు, ఉద్యోగాలు ఇవ్వాలంటూ దౌర్జన్యాలకు దిగుతున్నారు. రాయలసీమలో పలువురికి ఉపాధిని కల్పిస్తున్న కియా కంపెనీపైనా ఇదే తరహాలో వేధింపులు ప్రారంభించారు. చివరికి సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా బెదిరించి, బయటకు పంపిస్తున్నారు. ప్రభుత్వం మారగానే గతంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్‌లను తొలగించి, తమకు చెందిన వారికే ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. చివరికి కియాను కూడా తరిమేస్తారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు సీఎం చంద్రబాబు సింగపూర్ వంటి దేశాలకు వెళ్ళి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. తమ కూటమి పార్టీల నేతలు చేస్తున్న దుర్మార్గాలు మాత్రం ఆయనకు కనిపించడం లేదు. పథకాలను ఎగ్గొట్టేందుకు కొత్త ఎత్తులు:పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అనేది గత మూడు దశాబ్దాలుగా వింటున్నదే. కొత్తగా ఇంకో 'పీ' ని చేర్చి ప్రజలను మోసం చేసే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు తెరదీశారు. అన్ని వర్గాల్లో ఉన్న పేదలకు సాధికారత కల్పించడమే ఎజెండాగా ఉండాలే కానీ వారిని రాజకీయ పార్టీల వారీగా వర్గీకరించడం, కేవలం తన పార్టీకి చెందిన వారికే ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని చెప్పడం దుర్మార్గం. రాష్ట్రంలోని ప్రజలందరినీ సమానంగా చూస్తానని, ఎవరిపైనా పక్షపాతం చూపించను అని రాజ్యాంగంపై ప్రమాణం చేసి సీఎంగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు ఈ రకంగా మాట్లాడటం ద్వారా తన పదవికే మచ్చ తెచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతినెలా పింఛన్ లబ్ధిదారుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కొత్త పింఛన్ కోసం టీడీపీ నాయకుల ఇళ్లకు కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, యానిమేటర్లు, డీలర్లను తొలగించేశారు. ఏడాదికి 4 లక్షల కొత్త ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఈ నాయకులు, ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను వరుసపెట్టి పీకిపారేస్తున్నారు. నాడు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు:వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ సీఎంగా సంక్షేమ పథకాల కోసం కేటాయించిన ప్రతి రూపాయి ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేరింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేర్చిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. ప్రజలను ఆత్మగౌరవంతో బతికేలా వెన్నుదన్నుగా నిలిచారు. పావర్టీ ఐడెంటిఫికేషన్ ఆఫ్ పూర్ (పీఐపీ), పావర్టీ రూరల్ అప్రైజల్ (పీఆర్ఏ)ల ద్వారా పేదరికంలో ఉన్న నిజమైన లబ్దిదారులను గుర్తించి సామాజిక అసమానతలు లేకుండా చేశారు. కులాలు, పార్టీలు, ప్రాంతాలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# అనధికార న్యాయవాదికి ఝలక్

**రాజమహేంద్రవరం-నవభూమి:** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని అనధికారికంగా ఓ న్యాయవాది కలుస్తున్నారనే విషయం అలజడి సృష్టించింది. మిథున్‌రెడ్డిని కలవడానికి ఏసీబీ కోర్టు నలుగురు న్యాయవాదులకు అనుమతివ్వగా, హుస్సేన్ అనే న్యాయవాది ములాఖత్‌లకు హాజరవుతున్నారనే విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. మిథున్‌రెడ్డి ప్రధాన న్యాయవాది టి.నాగార్జునరెడ్డి తరపున హుస్సేన్ వస్తారని, ఆమేరకు ఆయన తమకు లేఖ రాశారని సెంట్రల్ జైలు అధికారులు చెబుతున్నారు. ఈ విషయాన్ని కోర్టుకు కూడా తెలియజేశామన్నారు. బుధవారం ఆ న్యాయవాది రాలేదని ఓ జైలు అధికారి చెప్పారు. ఏసీబీ కోర్టు ఫలానా న్యాయవాదులే వెళ్లాలని ఆర్డరు ఇచ్చినపుడు ఒక న్యాయవాది ఇచ్చిన లేఖను అధికారికంగా పరిగణించవచ్చా అనేది కూడా చర్చకు వచ్చింది. ఎవరు ములాఖత్‌కు వెళ్లినా వారితో ఆ న్యాయవాది వెళ్లడానికి వీలులేదు. మొత్తం మీద న్యాయవాది హుస్సేన్ జైలుకు వస్తుండడం వివాదాస్పదమైంది. బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో ఆ న్యాయవాది పత్తాలేరు. మిథున్‌రెడ్డి చిన్నాన్న జైలు వద్దకు వచ్చినా ఆయన వెంట రాలేదు.

రాజమహేంద్రవరం జైలులో రిమాండులో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని బుధవారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు కలిశారు. 40 నిమిషాలు మాట్లాడారు. నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కూడా జైలు లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా, జైలు అధికారులు ప్రధాన ద్వారం వద్ద నిలిపివేశారు. బయటకు వచ్చాక మోషేన్‌రాజు మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు.

## ఆక్రమణలకు గురైన పాఠశాల స్థలం



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూలై 30:**పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలం ఆక్రమణలకు గురైందని స్థానిక గ్రామస్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలానికి దాదాపు 30 ఏళ్ల క్రితం గ్రామస్తులు 5 ఎకరాల స్థలాన్ని ఐదు మంది రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసి 1993లో జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించారు స్థలం అదే గ్రామానికి చెందిన కోనంగి నారాయణ అనే వ్యక్తి కబ్జా చేసి ఇది తన సొంత స్థలం అంటూ తప్పుడు రెవెన్యూ రికార్డులను తయారు చేయించుకుని పంచాయతీ అనుమతి లేకుండా లేఔట్ వేసి ఐదు మందికి ఈ స్థలంలో ఇంటి జాగాలు విక్రయించినట్లు ఆలస్యంగా వెలుగు చూసింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు సమాచారం అందించి సర్వే చేయించారు ఈ సర్వేలో పాఠశాలకు సంబంధించిన స్థలం కబ్జా చేసి సర్వేలో వెల్లడైంది. ఆక్రమణదారునుపై చర్యలు తీసుకొని పాఠశాల స్థలాన్ని కాపాడవలసిందిగా గ్రామస్తులు తాసిల్దార్ కు విన్నవించారు

## టీబీ పేషెంట్లకు ప్రత్యేక గదులు కేటాయించాలి

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల ప్రభుత్వ వైద్యశాల లో రోగం నయం చేసుకోవటానికి వచ్చిన పేషెంట్లకు టీబీ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుదే రాజారావు అన్నారు. టిబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేయటం చాలా మంచిది, అలాగే ప్రభుత్వ వైద్యశాలలో టీబీ పేషెంట్లకు సపరేటుగా ఒక వార్డ్ కేటాయించాలని కోరుచున్నాము. టీబీ అత్యంత తొందరగా అంటుకునే అంటువ్యాధి కాబట్టి మామూలు పేషంట్ల వార్డ్ లోనే టిబీ పేషెంట్లు కూడా ఉంచడం వల్ల ఆ రూము లో ఉండే పేషెంట్లకు మొత్తం టిబీ వ్యాధి సోకే అవకాశం ఉన్నది కాబట్టి టీబీ పేషెంట్లు కు ఒక వార్డ్ కేటాయించవలసిందిగా బహుజన సమాజ్ పార్టీ కోరుకుంటున్నది.

## నకిలీ పత్రాలతో ఇళ్ల స్థలాలు విక్రయించారని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ జూలై 30:** పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు రెవెన్యూ రికార్డులను సృష్టించి ఇంటి స్థలాలను కోనంగి నారాయణ పై స్థలాలు కొన్న బాధితులు తాము మోసపోయామని ఎస్ఐ ధనుంజయ రెడ్డికి ఫిర్యాదు చేశారు. తమకు రిజిస్ట్రేషన్ చేయించిన స్థలానికి సంబంధం లేకపోవడంతో తాము మోసపోయామని పోలీసులను ఆశ్రయించారు. లక్షల రూపాయలతో తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని చూపెట్టి మోసం చేశాడని పేర్కొన్నారు ఇతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఇక బెజవాడ నుంచే నేరుగా హజ్‌యాత్ర

### సీఎంకు వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ ధన్యవాదాలు

**విజయవాడ-నవభూమి:** రాష్ట్రంలోని ముస్లింలు సులువుగా, సునాయాసంగా పవిత్ర స్థలం మక్కాకు చేరుకునే అవకాశం ఏర్పడింది. నేరుగా మక్కాకు చేరుకునేందుకు వీలుగా దేశవ్యాప్తంగా ఎంబార్కేషన్ పాయింట్లు కలిగిన 17 అంతర్జాతీయ విమానాశ్రయాల జాబితాలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం చోటు దక్కించుకుంది. ఇప్పుడు రాష్ట్రంలోనే ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటుతో హజ్‌యాత్ర చేసే ముస్లింలకు వేలాది రూపాయల డబ్బు, సమయం ఆదా కానున్నాయి. ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు పట్ల సీఎం చంద్రబాబుకు, మంత్రి ఫరూక్‌కు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, హజ్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

